మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం | 14 | నవంబర్ | 2023 | పేజీలు : 9



## మద్యం ఆదాయంతోనే బిఆర్ఎస్ పాలన



కారుకు ఓటేస్తే కుటుంబ సభ్యులు సీఎం

బీజేపికి ఓటేస్తే బిసి అభ్యర్థి సీఎం

ప్రజలే మా బలం... బలగం

దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు

9 లో

# దుబ్బాక దంగల్‌లో నిలిచేదెవరు?

• హోరాహోరీగా ప్రచారం • మిగిలింది పక్షం రోజులే



కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాధవనేని రఘునందన్‌రావు



చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, నవంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రాజకీయ విశ్లేషకుల దృష్టంతా దుబ్బాకపైనే కేంద్రీకృతమైంది. దుబ్బాకలో మూడు ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు ఉండడమే ఉత్కంఠకు కారణమని చెప్పవచ్చు. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ కంచుకోటగా ఉన్న దుబ్బాక కాషాయం కంచుకోటలోకి చేరడంతో సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు ఎటువైపు తీర్పు ఇస్తాడో అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే హోరాహోరీ పోరులో చివరికి గత ఎన్నికల ఫలితాల మాదిరిగానే రౌండ్ రౌండ్‌కు ఆసక్తి కలిగే అవకాశముంది. రామలింగారెడ్డి మరణంతో ఏర్పడ్డ ఉప ఎన్నికలో బీజేపి అభ్యర్థిగా బరిలో నిలిచిన రఘునందన్‌రావు సోలిపేట సుజాతపై స్వల్ప ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడంతో దుబ్బాక ముఖచిత్రమే మారిందని చెప్పవచ్చు. అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో ఊహించినంత బలంగా లేని బీజేపి అనూహ్య విజయం సాధించడం, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపి విస్తరించడానికి దుబ్బాక రోడ్‌మ్యాప్ వేసిందనే చెప్పక తప్పదు. ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా మిగతా 2లో..



## రికార్డు మెజార్టీ ఖాయం

ఇంటింటా తిరుగుతూ గులాబీ శ్రేణుల ప్రచారం

ప్రచారానికి అపూర్వ స్పందన

4 లో





## ప్రజలే బీఆర్ఎస్‌కు బలం

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సే
- పదేళ్ళలో హుస్నాబాద్ రూపురేఖలు మారాయి
- మూడోసారి ఆశీర్వదించాలంటూ వేడుకోలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్

హుస్నాబాద్, నవంబర్ 13, మనం న్యూస్ః ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, వారే తన బలం అని హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని 4, 16 వ వార్డుల్లో తన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన ప్రజలు మంగళ హారతులతో మిగతా 2లో..

## కేసీఆర్ బాధితుల పక్షాన నేను ముందుంటా

- పేదల భూములు లాక్కున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి
- ఆత్మాభిమానానికి, అధికార అహంకారానికి మధ్య పోరు
- గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్



కొండపాక, నవంబర్ 13, మనం న్యూస్ః పేదల భూములు లాక్కొని వారి జీవితాల్లో దుఃఖాన్ని నింపిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని గజ్వేల్ నియోజకర్గ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నియోజకవర్గంలోని కొండపాక మండలంలో బందారం అంకిరెడ్డిపల్లి, దుద్దెడ, రాంపల్లి మర్పడగ, ఖమ్మంపల్లి, సిరిసినగండ్ల, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం మిగతా 2లో..

# ప్రజలే బీఆర్ఎస్‌కు బలం



మొదటి పేజీ తరువాయి..

ఘనస్వాగతం పలికారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సేనని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని ఆయన కోరారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ నుండి మొదలయ్యిందన్నారు. కేసీఆర్ దయవల్ల అవకాశాలు పొందడంతో పాటు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే ఇంత ఎత్తుకు ఎదిగానన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తున్నదని, పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా అన్నారు. నాడు హుస్నాబాద్ నియోజకవర్గం ఎలా ఉండే ఇప్పుడెట్లా అయ్యిందో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. దశాబ్దాల కాలంగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణను వందేళ్ల వెనక్కి తీసుకుపోయిందన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు అర్రులు చాచి ఉన్నారని, ఈ క్రమంలో మోసపూరిత హామీలు, పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న ఈ పథకాలను అక్కడ ఎందుకు అమలు చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ ఎలా అమలు చేస్తారంటూ నిలదీయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు బాస్‌లు లేరని, ప్రజలే బాస్‌లని ప్రజలకు అవసరమైన పథకాలను కేసీఆర్ ఎవరి అనుమతి లేకుండానే అమలు చేస్తారన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు వాల సుప్రజ, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్



సదాశివపేట, నవంబర్ 13, మనం న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, చింత ప్రభాకర్ ప్రజలకు అందిస్తున్న సేవలకు గాను తాము బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎనికేపల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫరూఖ్ తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి ఆయన బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌ను వీడిన వారిలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, సదాశివపేట మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షులు పిల్లోడు విశ్వనాథం ఆధ్వర్యంలో చందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సుమారు 200 మంది బిఆర్ఎస్‌లో చింత ప్రభాకర్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపిటిసి అహ్మద్, సర్పంచ్ శేఖర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్, నాయకులు షబ్బీర్, మియా అఫ్సర్, అంబరీష్, మాజీ సర్పంచ్‌లు చంద్రన్న, నర్సింలు, మాజీ ఎంపిటిసి మానయ్య, రమేష్, ముబీన్, బాబు మియా ఉన్నారు.

# దుబ్బాక దంగల్‌లో నిలిచేదెవరు?

మొదటి పేజీ తరువాయి..

కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు బరిలో ఉండడంతో పోటీ రసవత్తంగా మారింది.

*మూడు పార్టీలకూ జీవన్మరణ సమస్యే*

దుబ్బాకలో రాజకీయం మూడు పార్టీల భవిష్యత్తు రాజకీయాన్ని ప్రభావితం చేయనుంది. అభ్యర్థుల వ్యక్తిగత రాజకీయ భవితవ్యాన్ని నిర్దేశించడం కాకుండా పార్టీ ఉనికి కూడా వీరిపైనే ఆధారపడి ఉండొచ్చనే అర్థమవుతోంది. గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలితాన్ని పునరావృతం చేయాలన్న ఏకైక లక్ష్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక నేతలను సమాయత్తం చేయడమే కాకుండా వివిధ పార్టీల నుండి చేరికలు కూడా భారీగానే జరుగుతుండడంతో మరోమారు బీజేపీ విజయం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలోనూ మెజార్టీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌కు ఉన్నప్పటికీ తన రాజకీయ చతురతతో రఘునందన్‌రావు విజయం సాధించగలిగాడు. మరోమారు ఉత్కంఠ పోరులో తనకు గెలుపు తథ్యమనే ధీమాతో రఘునందన్‌రావు ప్రచారం సాగిస్తున్నాడు. దుబ్బాకలో మరోమారు విజయఢంకా మోగించడం ద్వారా పార్టీలో తన ప్రాభవాన్ని మరింతగా మెరుగుపరుచుకోవడంతోపాటు, అత్యంత కీలక నేతగా మారే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే దుబ్బాక అభివృద్ధి ప్రదాతగా పేరున్న చెరుకు ముత్యంరెడ్డి సెంటిమెంట్ కలిసి రావడంతోపాటు ప్రస్తుతం అధికార పార్టీగా కాంగ్రెస్సే ప్రత్యామ్నాయమన్న పరిస్థితులు కలిసివస్తాయన్న ఆశాభావంతో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వంద రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి అందరినీ కలవడం, సౌమ్యుడిగా పేరుండడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశంగా పరిగణించవచ్చు. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే పార్టీకి కంచుకోటగా ఉన్న దుబ్బాకను ఎలాగైనా హస్తగతం చేసుకోవాలనే ఉద్దేశంతో దుబ్బాక దండు సంగ్రామానికి సన్నద్ధమైంది. మెదక్ పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్న ప్రభాకర్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండి క్యాడర్‌లో జోష్ పెంచడంతోపాటు పార్టీ క్యాడర్‌లో స్పీడ్‌ను పెంచారు. అనుకోకుండా పార్టీప్రచారంలో కత్తిపోటుకు గురవడం, మరో పది రోజుల పాటు ప్రచారం చేయడానికి వీలు లేని పరిస్థితులు ఉండడంతో ప్రచార బాధ్యతనంతా ద్వితీయ శ్రేణి నాయకత్వమే భుజాలపై వేసుకుంది. దుబ్బాక గెలుపు ఈ ఎన్నికల్లో అనివార్యమని భావిస్తున్న మంత్రి హరీష్‌రావు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తుండడం, అందుకు అనుగుణంగా క్యాడర్ సిద్ధమవుతుండడంతో ప్రచారంలో వేగం పెంచారు లోకల్ లీడర్స్. ఏది ఏమైనా ప్రస్తుతానికి ఫలానా పార్టీయే గెలుస్తుందన్న స్పష్టమైన అభిప్రాయమైతే లేకపోవడంతో మిగిలిన పక్షం రోజులు ఎవరు ఏ విధంగా ప్రజలను ప్రభావితం చేస్తారో, దుబ్బాక గడ్డపై జెండా ఎగుర వేస్తారో వేచి చూడాలి.

# కేసీఆర్ బాధితుల పక్షాన నేను ముందుంటా

మొదటి పేజీ తరువాయి..

రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎంతో మందిని మోసం చేశారని, కేసీఆర్ బాధితులు లక్షల్లో ఉన్నారని, వారి పక్షాన నేను ముందుండి కొట్లాడుతానని ఈటల రాజేందర్ శపథం చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని, కోట్లాది రూపాయలు గడించేందుకు రియల్ ఎస్టేట్ వారికి అప్పగించారన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కోసం 20 ఎకరాలు అవసరం ఉంటే 350 ఎకరాలు పేదల భూములు తీసుకొని వారికి తీవ్ర అన్యాయానికి గురి చేశారన్నారు. తాను కూడా ఒక బాధితుడినే అని, నా భూములు కూడా తీసుకున్నారని బాధితులందరికీ అండగా ఉంటానన్నారు. అన్యాయం, అణిచివేత, అవినీతి, అక్రమాలు ఎక్కడ ఉంటాయో అక్కడ తానుంటానని ధర్మానికి కట్టుబడి ఉన్న తనకు ఓటు వేసి ఆశీర్వదించాలిలని కోరారు. పాండవులకు, కౌరవులకు యుద్ధం జరుగుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్న, ఏండేళ్లు మంత్రిగా పని చేసిన, కరోనా సమయంలో కాళ్లకు బట్టకట్టుకొని సేవ చేసిన నన్ను మామ, అల్లుళ్లు పార్టీ నుండి వెల్లగొట్టారన్నారు. రూ. 600 కోట్లు హుజురాబాద్‌లో ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని అనుకున్నారు కానీ ప్రయత్నాలు ఫలించలేదన్నారు.



నియోజకవర్గపరిధిలోని పలు గ్రామాల్లో భూములు లాక్కొని వేల కోట్లు దండుకున్నారు. రాష్ట్రంలో పేదవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితబంధు, బిసిబంధు, యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా ఓట్లు దండుకొని మోసం చేశారన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే సెతం అయి ఉండి గ్రామాల్లో పర్యటించక కేవలం ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌కు మాత్రమే పరిమితమయ్యారన్నారు. ఇంతకుముందు ప్రగతి భవన్ ఖాళీచేయాల్సిందే అన్నారు. రాష్ట్రంలో



అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర వాటా ఉందని గుర్తు చేశారు. గ్రామాల్లోని తల్లిదండ్రులు కడుపు కట్టుకొని పైసా పైసా కూడ బెట్టి హైదరాబాద్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు డబ్బులు పంపిస్తే పేపర్ లీకేజీలు చేసి వారి మరణానికి కారకుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బీజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇల్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. దుద్దెలో ముదిరాజ్ సంఘం వారు ఈటల రాజేందర్‌కు మద్దతునిస్తూ ఏకగ్రీవ తీర్మానం అందించారు. ఇందులో గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు ఉన్నారు. అలాగే పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఈటల సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బైరి శంకర్, శశిధర్ రెడ్డి, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటెలా వేసేది....?

### పంచాయతీ కార్యదర్శుల్లో ఆందోళన

### పోలింగ్ కేంద్రాల్లో డ్యూటీకే పరిమితమా

చిన్నకోడూరు, నవంబర్ 13, మనం న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం విస్తృత ప్రచారం చేస్తుంది. ఓటు విలువ తెలుపుతూ ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలను అప్పగించింది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ సెక్రటరీలు తమ ఓటు వేస్తామా లేదా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాల బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు కేటాయించారు. సెక్రటరీలు నివసించే చోటుకు దూరంగా విధులను నిర్వహించడంలో ఓటు వేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఓ వైపు విధులను నిర్వర్తిస్తూనే మరో వైపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుందామన్నా ఆ అవకాశం లేకుండాపోయిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల రోజున విధుల్లో ఉన్నట్లు దరఖాస్తు ఫారం 12కు ఆర్డర్ కాపీ జత చేయాల్సి ఉండగా అందుకు సంబంధించి ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ కార్యదర్శుల్లో మరింత ఆందోళన నెలకొంది. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ తమపై ఎన్నికల బాధ్యతను మోస్తూ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని మనమూ కోరుకుందాం.

# కాం(గ్రెస్‌ను నమ్మితే కటిక చీకట్లే



చిన్నకోడూరు, నవంబర్ 13, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం కటిక చీకట్లపాలవుతుందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మా ఓట్లన్నీ గంపగుత్తగా హరీష్‌రావుకే వేస్తామని మండల ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన పత్రాన్ని ఎంపిపి మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందించిన అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కాంక్షించే బిఆర్ఎస్ కావాలా.. రాబంధులాంటి కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రైతన్న సంతోషంగా ఉండేందుకు బిఆర్ఎస్ 24 గంటల కరెంటు ఇస్తే కాంగ్రెస్ 3 గంటల కరెంటు చాలంటుందని, ఈ విషయంపై రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అర్ధమవుతుందన్నారు. ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్‌ను అందిస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి లక్షా యాభై వేల మెజార్టీతో ప్రజా రంజకుడు హరీష్‌రావుకే ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, జిల్లా ఫారెస్ట్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఏఎంసి వైస్ ఛైర్మన్ కుంటయ్య , రామునిపట్ల సర్పంచ్ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, పుచ్చకాయల రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మల్లన్నను దర్శించుకున్న గజ్వేల్ ఏసిపి శ్రవణ్‌కుమార్

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు

కొమురవెల్లి, నవంబర్ 13, మనం న్యూస్ః మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనానికి గజ్వేల్ ఏసిపి శ్రవణ్‌కుమార్ కుటుంబ సమేతంగా సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసిన ఏసిపి శ్రవణ్ కుమార్ దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, కానిస్టేబుల్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ముమ్మర వాహన తనిఖీలు



ములుగు, నవంబర్ 13, మనం న్యూస్ః త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాలతో పోలీస్ యంత్రాంగం వాహనాల తనిఖీలు ముమ్మరం చేసింది. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రజలను మభ్య పెట్టడానికి, ప్రలోభాలకు గురి చేయడానికి ఎలాంటి మద్యం, డబ్బు, ఇతరత్రా వస్తువులను తరలించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ములుగు మండల పరిధిలోని కొట్యాల్, బండమైలారం, తునికి కలీసా, అచ్చాయిపల్లి, వంటిమామిడి, రాజీవ్ రహదారిపై సోమవారం స్పెషల్ చెక్ పోస్టులు నిర్వహించాచారు. ఈ సందర్భంగా వారు అటుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## పండుగ పర్వదినాన అపశృతి

### ప్రమాదవశాత్తు దుకాణంలో చెలరేగిన మంటలు



మిరుదొడ్డి, నవంబర్ 13, మనం న్యూస్ః దీపావళి పండుగ పర్వదినాన అపశృతి చోటు చేసుకున్న సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సిద్దిపేటకు చెందిన నారాయణ గత పదహారు సంవత్సరాలుగా అక్బర్‌పేట వద్ద ఫుట్‌వేర్ షాపును నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. దీపావళి పండుగ కావడంతో సాయంత్రం షాపులో పూజలు ముగించుకొని దుకాణం మూసి వెళ్లినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా స్థానికులు బాణాసంచా కాల్చడంతో మిరుగులు షాపులోకి వెళ్లడం జరిగిందో, లేదంటే దుకాణంలో పండుగను పురస్కరించుకొని వెలిగించిన దీపాల వల్లో ప్రమాదం చోటు చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూసి ఉన్న దుకాణం నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. దుకాణంలోని సుమారు రూ. 5 లక్షల సామాగ్రి కాలి బూడిద కావడం జరిగిందని బాధితుడు నారాయణ ఆరోపిస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు



మిరుదొడ్డి, నవంబర్ 13, మనం న్యూస్ః రైతుల భూములను కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేయడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల భూములను కొల్లగొట్టే విధంగా కేంద్రం ప్రభుత్వం బీజేపి నాయకులను బెదిరించడం జరుగుతుందన్నారు. డ్రోన్ కెమెరాలతో సర్వే చేయించి రైతులను ఆగం చేసే విదంగా బీజేపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇదే విషయంపై మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లడంతో సర్వే జరగకుండా నిలిపివేయడం జరిగిందన్నారు. భూములను కబ్జా చేసేలా కేంద్రం వ్యవహరిస్తే వేలాది మంది రైతులు భూములను కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపిల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు, నాయకులు చార్వాక కుమార్, మల్లేశం, స్వామి, చంద్రం, మల్లయ్య, నర్సింలు, కిష్టయ్య, సాయి, రాములు, బైరయ్య, మహేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరికలు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి





-సంక్షేమ పథకాల అమలు చూసి బిఆర్ఎస్‌లో చేరిక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసిదుబ్బాక నియోజకవర్గంలోని యువత బిఆర్ఎస్‌లో చేరడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీలో ఆయా యూత్ సంఘాల నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వారి రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధర్మారం బాబు, చార్వాక కుమార్, పసులకాడి రమేష్, శేఖర్, సాయి, రాధాకృష్ణ, గొట్టం స్వామి, తిరుపతితోపాటు ఉన్నారు.

# రికార్డు మెజార్టీ ఖాయం





సిద్దిపేట, నవంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన అభిమాన నాయకుడు హరీష్‌రావుకు ఈ ఎన్నికల్లో రికార్డు మెజార్టీ ఖాయమంటూ గులాబీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి రోజు 18 గంటలు పని చేస్తూ సిద్దిపేటను తన కుటుంబంలా భావించే హరీష్‌రావుకు ముమ్మాటికీ అండగా ఉంటామంటూ ప్రజల నుండి సానుకూలత వ్యక్తమవుతోంది. స్వచ్ఛతలో, హరితహారంలో, అన్ని రంగాలలో మహానగరాలకు ధీటుగా సిద్దిపేటను మార్చిన హరీష్‌రావుకు రికార్డు మెజార్టీని గిఫ్ట్‌గా ఇస్తామని పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. సోమవారం నాడు పట్టణంలోని 24వ వార్డులో ఇంటింటా తిరుగుతూ అభివృద్ధిపై ముద్రించిన ప్రత్యేక పుస్తకాలను పంచుతూ ఇంటింటికీ తిరిగారు. మంత్రి హరీష్‌రావు ఎన్నికలప్పుడు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించకున్నా మేమంతా హరీష్‌రావు వెంటే అంటూ ఆదరిస్తున్నారన్నారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ముమ్మాటికీ ఖాయమని, హరీష్‌రావుకు బంపర్ మెజార్టీ తథ్యమన్నారు. కేసీఆర్ గురువు మృత్యుంజయ శర్మ నివాసానికి వెళ్లడంతోపాటు బ్రహ్మకుమారీలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాంచందర్, కడవేర్గు సాయికుమార్, రాజిరెడ్డి, తుమ్మ గోపిలు పాల్గొన్నారు.





## నారాయణరావుపేటలో..

నారాయణరావుపేట మండలం మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొంపెల్లి పద్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనుక్షణం అండగా ఉండే హరీష్‌రావుకు తామంతా వెంట ఉంటామంటూ ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.

## సిద్దిపేట అర్బన్‌లో...

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వెల్కటూరు, నాంచార్‌పల్లి గ్రామాల్లో సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపిలు ఎన్నికలప్పుడు వచ్చే చుట్టాల వంటి వారని, నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపిలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మంత్రి హరీష్‌రావుకు వ్యతిరేకంగా పోటీ చేయాలంటేనే భయపడుతున్నారని, కాంగ్రెస్, బీజేపిలు బిఆర్ఎస్‌కు పోటీయే కాదని, మెజార్టీ కోసమే హరీష్‌రావుకు ప్రజల మధ్యనే పోటీ ఉంటుందన్నారు. రైతుబంధు, రైతుబీమాతోపాటు రైతుల కుటుంబాలకు భరోసా కల్పించిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్‌తో కుటుంబ పెద్దగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల బాలరంగం, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, వైస్ ఎంపిపి ఎల్లం, పిఏసిఎస్ ఛైర్మన్ చింతల శ్రీనివాస్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ ప్రవీణ్‌రెడ్డి, మిట్టపల్లి ఉప సర్పంచ్ సంతోష్, అర్బన్, రూరల్ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నంగునూరులో...

నంగునూరు మండల పరిధిలోని వెంకటాపూర్‌లో సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామంలోని రైతులు పార్టీ ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని నాయకులను నిలదీశారు. రైతురుణమాఫీ చేస్తానని చెప్పింది కానీ ఇంత వరకు ఒక్క రైతుకుకు కూడా రుణమాఫీ ఎందుకు చేయలేదని గ్రామానికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు. వెంటనే ప్రభుత్వం చేస్తామన్న రుణమాఫీ చేయాలన్నారు. విషయం తెలుసుకున్న రాజ్‌గోపాల్‌పేట పోలీసులు అక్కడికి చేరుకొని గొడవను ఆపివేశారు.











# బిఆర్ఎస్ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదు

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, నవంబర్ 13, మనం న్యూస్ః తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో , నారాయణరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ, తూంకుంట నర్సారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో నిలువు దోపిడీ చేశారన్నారు. సంక్షేమ పథకాలని చెప్పి ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను బిఆర్ఎస్ కాపీ





కొట్టిందన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లని చెప్పి కొద్దిమందికే ఇచ్చారన్నారు.

**–కాంగ్రెస్‌కు నిశ్శబ్ద ఓటు రాబోతుంది**

బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ రానుందని డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరమని చెప్పుకునే మంత్రి హరీష్‌రావు కమీషన్‌ల తొలి ఫలితం ఆయనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, గ్రామాల్లో కనీసం మురికి రోడ్లు, సిసి రోడ్లు లేవన్నారు. ఆరేళ్ల నుండి కొత్త రేషన్ కార్డు రాలేదని ఆయన మండిపడ్డారు. ప్రచారంలో కాంగ్రెస్‌కు



బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్, ఉపాధ్యక్షులు పరశురామ్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్ధతు

## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 13, మనం న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఎంఆర్‌పిఎస్ టిఎస్ సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు జాతీయ వర్కింగ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇంచార్జ దండోరా శివరాజ్‌లు అన్నారు. తెలంగాణ భవిష్యత్తు దృష్ట్యా కేసీఆర్‌కు మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్షేమం, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ, డప్పు చెప్పు వృత్తిదారులకు పెన్షన్, హైదరాబాద్ నడిబొడ్డున ఎకరం స్థలం కేటాయించి మాదిగ భవన నిర్మాణం, విద్య వైద్య రాజకీయాల్లో తమకు అవకాశం కల్పించాలని మంత్రి హరీష్‌రావును కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మాదిగ ఉపకులాల హక్కులకు భంగం కలగకుండా న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో కాంగ్రెస్, బీజేపిలు మాదిగలను మోసం చేస్తూ వస్తున్న పార్టీలుగా దళితులపై దాడులు చేసినా స్పందించని కాంగ్రెస్, బీజేపిలు ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల నుండి కాలయాపన చేస్తూ మరోసారి మోసం చేయడానికి వస్తున్నాయని, మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని పదేళ్లు కావస్తున్నా వర్గీకరణ చేయలేదని, మందకృష్ణ మాదిగ జాతిని తాకట్టుపెట్టి వలాభం కోసం భారీ జన సమీకరణ చేసి నరేంద్రమోదీకి దండం పెట్టేలా మాదిగలను మరోసారి మోసం చేసిన బీజేపి



అభ్యర్థులకు అవకాశం ఇవ్వద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్, జిల్లా అద్యక్షులు భూమిగారి రాజేంద్ర, గౌరవ అధ్యక్షులు బొంబాయి వెంకన్న, జిల్లా మాజీ అధ్యక్షులు దుర్గని నర్సింలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల కృష్ణ, ఎర్ర ఎల్లం, దేవులపల్లి రాజేందర్, గుడికందుల ఎల్లం, బాలిగారి కృష్ణ, సిద్ధిని రాజమల్లయ్య, గడ్డం వెంకటేష్, జంగాపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కే మా మద్ధతు

## సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపిన కుల సంఘాలు



ములుగు, నవంబర్ 13, మనం న్యూస్ః అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాదిగ మాల సంఘం, ముదిరాజ్ సంఘం, రజక సంఘం, రెడ్డి సంఘం ముఖ్య నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన మామిడ్యాల గ్రామంలో ఏఎంసి ఉపాధ్యక్షులు కోడూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారసభ నిర్వహించారు. ఈ సంరదర్భంగా ఏఎంసి చైర్మన్ మహమ్మద్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీ గెలిపించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్‌కు మద్ధతు ఆయా సంఘాలు ఏకగ్రీవ తీర్మానం తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, కేటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, ఎంపిటిసిలు లింగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలవగానే ఆరు గ్యారంటీల అమలు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి

తొగుట, నవంబర్ 13, మనం న్యూస్ః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయణ సౌకర్యం, ఏకకాలంలోరైతులకు రెండు లక్షల రుణమాఫీ వంటి హామీలు అమలు చేస్తామన్నారు. కావున నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, కొంగరి నరసింహులు, భూపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, అనిల్, రాములు, మైపాల్‌రెడ్డి, శ్రీనాకర్‌రెడ్డి, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన నామినేషన్‌ల స్క్రుటినీ

## పలు నామినేషన్‌ల తిరస్కరణ

సిద్దిపేట, నవంబర్ 13, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాలుగు నియోజకవర్గాలలో నామినేషన్‌ల ప్రక్రియ ముగియగా సోమవారం నామినేషన్‌లను స్క్రుటినీ చేశారు. సిద్దిపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులుగా 39 మంది నామినేషన్ వేయగా అందులో 2 నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి అయిన నాగరమణ, బిఎస్పీ పార్టీ తరుపున నామినేషన్ వేసిన మంద పాండుల నామినేషన్‌లు తిరస్కరించబడ్డాయి. దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థుల నామినేషన్‌ల స్క్రుటినీలో ఏడుగురి నామినేషన్‌లు తిరస్కరించబడగా మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీలో నిలువనున్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బరిలో 34 మంది అభ్యర్థులు పోటీలో నిలువనున్నారు. ఇద్దరి నామినేషన్‌లు తిరస్కరించబడ్డాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

కొమురవెల్లి, నవంబర్ 13, మనం న్యూస్‌: ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశాల మేరకు సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఆలయ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, చేర్యాల ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురవకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో





ఓటు వజ్రాయుధం వంటిదని, అలాంటి ఓటును ప్రతి ఒక్కరు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని వారి భవితవ్యం కోసం ఉన్నతమైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 67100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ముఖ్యంగా యువత తమ వద్ద సి విజిల్ యాప్‌ను ఉంచుకొని ఏవైనాసంఘటనలు చోటు చేసుకున్నా, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తే వెంటనే యాప్ ద్వారా ఫోటోలు, వీడియోల రూపంలో సమాచారం అందిస్తే సదరు అధికారుల వారిపై చర్యలు తీసుకుంటారని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## దుబ్బాక నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండాయే

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు వల్లకొండ సంజీవరెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 13, మనం న్యూస్‌: నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వల్లకొండ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో దుబ్బాక నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వారి రాజకీయ ఉనికి కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని కుట్రలు చేసినా దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## ప్రియుడి మోజులో భర్తను హత్య చేసిన భార్య



దుబ్బాక, నవంబర్ 13, మనం న్యూస్‌: ప్రియుడి మోజులో పడి భర్తను భార్య హతమార్చినన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దుబ్బాక సిఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గామానికి చెందిన స్మైలి నవీన్ (35) గతంలో జీవనం కోసం విదేశాలకు వెళ్లి అక్కడి నుండి వచ్చి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య ఉదయరాణికి గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన శ్యామనా గరాజుతో అక్రమ సంబంధం ఏర్పడింది. నాగరాజు సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ విషయం భర్తకు తెలియడంతో భార్యభర్తల మధ్య తరుచుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో నవీన్‌ను హతమార్చా లని ఇద్దరు నిర్ణయించుకున్నారు. ఇదే అదునుగా భావించి ఆదివారం రాత్రి నాగరాజు నవీన్‌కు గ్రామ శివారులో మద్యం తాగించాడు. నవీన్ ఇంటికి వచ్చి పడుకున్న తర్వాత ఇద్దరు కలిసి నవీన్‌ను సంపులో ముంచి హత్య చేసినట్లుగా తెలిపారు. సిఐ కృష్ణ సంఘటనా స్థలానికి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్‌తో కలిసి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. మృతుని సోదరని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హరీష్‌రావు నామినేషన్ తిరస్కరించాలి

### ఎన్నికల అఫిడవిట్‌లో గోప్యత ఎందుకు?

### బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, నవంబర్ 13, మనం న్యూస్‌: తప్పుల తడకగా హరీష్‌రావు ఇచ్చిన ఎన్నికల అఫిడవిట్ నామినేషన్‌ను తిరస్కరించాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, సిద్దిపేట అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ఎన్నికల అఫిడవిట్‌లో హరీష్‌రావు తన కొడుకు వివరాలు చేర్చలేదన్నారు. కొడుకు ఆర్చిన్ మాన్ విషయాలను గోప్యతగా ఉంచడానికి కారణమేంటని, హరీష్‌రావు తన అక్రమ సంపాదన ఆస్తులు ఆర్చిన్ మాన్ పేరు మీద ఉన్నాయా అని ప్రశ్నించారు. హరీష్‌రావు తన అఫిడవిట్‌లో కేసుల వివరాలు కూడా చేర్చలేదని, తెలంగాణ భవన్‌లో దళిత ఉద్యోగులపై దాడి చేసిన కేసులు వివరాలు ఎందుకు చేర్చలేదన్నారు. చట్టాలు నీకు చుట్టమా అని ప్రశ్నించారు. హరీష్‌రావు రాజ్యాంగాన్ని ఎన్నికల నియమావళిని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. హరీష్‌రావు ఎన్నికల అఫిడవిట్‌పై అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి హరీష్‌రావు నామినేషన్ తిరస్కరించాలని, లేనిపక్షంలో కోర్టు ద్వారా న్యాయానికై పోరాడుతామన్నారు.



## ప్రజల మధ్యలో ఉన్న వ్యక్తిని ఆదరించండి

### బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

కొండాపూర్, నవంబర్ 13, మనం న్యూస్‌: ప్రజల మధ్యలో ఉన్న వ్యక్తిని ఆదరించి ఆశీర్వదించండి అని బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, సబ్బండ వర్గాలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. సోమవారం కొండాపూర్ మండలం గొల్లపల్లి, మునిదేవునిపల్లి, మన్సాన్‌పల్లి, గడి మల్కాపూర్, సిహెచ్. కోనాపూర్, మారెపల్లి, దాపూర్, గంగారం, శివన్నగూడెం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనకు అధికారం, పదవి లేకపోయినా ప్రజల కోసం నిలబడి నిధులు తీసుకురావడం జరిగిందని, రైతుబీమ వంటి పథకాలను ప్రజలకు చేరవేయడం జరిగిందన్నారు. జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో ఏ ఒక్క రోజు కూడా ప్రజలకు కనిపించలేదన్నారు. ఈసారి మళ్లీ ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజల్లోకి వస్తున్నాడని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయమాటలు చెప్తున్నాడన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేయద్దని, ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సంగారెడ్డి కో ఆర్డినేటర్ పట్నం మాణిక్యం, జిల్లా నాయకులు ముఖీమ్, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకమ్ విఠల్, ఉమ్మడి జిల్లాప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, జెడ్పిటిసిపద్మావతి, పాండురంగం, వైస్ ఎంపిపి లక్ష్మీ రామచందర్, మన్సాన్‌పల్లి సర్పంచ్‌లు అనిత నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## మైనంపల్లి రోహిత్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్



నిజాంపేట, నవంబర్ 13, మనం న్యూస్‌: మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నసీరుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తెలం గాణ ప్రజలు బిఆరెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతుం దన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈసారి ఎన్నికల్లో మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్‌టియుటిఎస్ నిజాంపేట మండల కార్యవర్గం ఎన్నిక




నిజాంపేట, నవంబర్ 13, మనం న్యూస్‌: ఎస్‌టియుటిఎస్ నిజాంపేట మండల కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రణీత్‌కుమార్, రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చల్మెడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకు న్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్. నవీన్ రత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా బి. శ్రీకాంత్, కోశాధికారిగా జి. శ్రీకాంత్ తదితరులు మండల బాధ్యులు ఉన్నారు. సభ్యులుగా జి. ప్రభాకర్, డి. మోహన్, కె.వై. శ్రీధర్‌రావులు ఉన్నారు.

# హరీష్‌రావు అరాచకాలు ఆగాలంటే బీజేపి గెలవాలి

## సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, నవంబర్ 13, మనం న్యూస్: సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్‌రావు అరాచకాలు, దౌర్జన్యాలు మితిమీరుతున్నాయని, వాటిని అరికట్టాలంటే బీజేపి పార్టీని గెలిపించాలని సిద్దిపేట బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి, ఎన్సాన్‌పల్లి గ్రామాల్లో బీజేపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్





ఇండ్లు, దళితబంధు, బిసిబంధు ఎంత మందికి వచ్చాయని ప్రశ్నించారు. అధికార పార్టీకి తొత్తులుగా పని చేసే వారికి బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి తప్ప పేద ప్రజలకు అందడం లేదన్నారు. యువత ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నాయని, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.హరీష్‌రావు అబద్ధాలకు అంతే లేదని ఎద్వే చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం సరిగ్గా ఉంటే బిఆర్ఎస్ నాయకులు యశోద ఆసుపత్రికి ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి



మోసపోవద్దన, పైపైన ప్రేమలు తప్ప వారికి ప్రజల పట్ల ప్రేమ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, సిరిసిల్ల ఇంచార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, అర్బన్ మండల అధ్యక్షులు పురుమాండ్ల నరసింహారెడ్డి, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, నాయకులు మల్లేశం, దుర్గారెడ్డి, వెంకట్, సాంబరెడ్డి, రాజు, గోపి, రవికాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంపదను దోచుకుంటున్న బిఆర్ఎస్



### -బిఆర్ఎస్ అక్రమాలకు తెర దించాలి

### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక/చేగుంట, నవంబర్ 13, మనం న్యూస్: ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చివేసి నేడు తెలంగాణ సంపదను బిఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకొని ప్రజలను అమాయకులను చేసి ఆడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బోనాల కొండాపూర్, పులిమామిడి, కిష్టాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ప్రజల నుండి దోచుకున్న డబ్బును ఓట్ల కోసం పంచుతారని, వారిచ్చే డబ్బులను తీసుకొని ఓటును మాత్రం కాంగ్రెస్ పార్టీకే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులు పెరిగిపోయి యువత మద్యానికి బానిసవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత ముత్యంరెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప కొత్త బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిందేమీ లేదన్నారు. తొమ్మిదేళ్లుగా ఎంపిగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి చేగుంట



మండలానికి డిగ్రీ కళాశాల ఎందుకు తీసుకురాలేకపో యారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. కావున ప్రజలు బిఆర్ఎస్ అక్రమాలకు తమ ఓటు ద్వారా తెరదించాలని, కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు.

# పండగపూట విషాదం

## మెదక్ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు చిన్నారులు దుర్మరణం



మెదక్, నవంబర్ 13, మనం న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా వరుస మూడు రోజుల సెలవులతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని భావించిన ఆ కుటుంబం కల ఆవిరైపోయింది. మెదక్ పట్టణంలోని పల్స్ ఆసుపత్రి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే దీపావళి పండుగకు టపాకాయలు కొన్చిందుకు తల్లి అన్నపూర్ణ తన ఇద్దరు పిల్లలను తీసుకొని స్కూటీపై బయల్దేరింది. ఈ క్రమంలో టిప్పర్ స్కూటీకి తగలడంతో చిన్నారులు పృథ్వీతేజ (12), ప్రణీత్ తేజ (12)ల తలపై నుండి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కళ్ల ఎదుటే కన్న కొడుకులు విగత జీవులుగా పడి ఉండడంతో ఆ తల్లి రోదనలు మిన్నంటాయి. ఆమెను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. గాయాలపాలైన అన్నపూర్ణను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించగా ఆమెకు చికిత్స అందిస్తున్నారు. కళ్లెదుటే కన్నబిడ్డలను కోల్పోవడంతో ఆమె షాక్‌కు గురైంది. సరిగ్గా యేడాది క్రితమే తన భర్త శ్రీనివాస్‌ను రోడ్డు ప్రమాదంలో కోల్పోయిన అన్నపూర్ణ ఇప్పుడు తన ఇద్దరు పిల్లలను అదే రోడ్డు ప్రమాదంలో కోల్పోవడంతో ఆమె ఒంటరి అయింది. కాగా ఆమె భర్త శ్రీనివాస్ హోంగార్డుగా పని చేసేవాడు. వీరిది టేక్మాల్ మండల పరిధిలోని కాదులూరు గ్రామం. అన్నపూర్ణ కేజీబీవీలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తూ మెదక పట్టణంలోనే నివాసం ఉంటుంది.

## లకుడారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడి మృతి

కొండపాక, నవంబర్ 13, మనం న్యూస్: కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన గత సంవత్సరం సంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై లకుడారం వచ్చారు. ఆయన మృతి పట్ల ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.



# అన్నారం గ్రామపంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

## జిల్లా కలెక్టర్ డా. శరత్

సంగారెడ్డి, నవంబర్ 13, మనం న్యూస్ః అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో నిషేధిత ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులకు ఇంటి నెంబర్లు కేటాయించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.ఎం. సుదర్శన్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుమ్మడిదల మండలం అన్నారం గ్రామపంచాయతీలోని ప్రభుత్వ నిషేధిత భూమిలో ఆరుగురు ప్రైవేటు వ్యక్తులకు పంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్లు కేటయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి తన సొంత రక్తసంబంధీకులకు ఒక వార్డు సభ్యునికి, బంధువులకు ఇంటి నెంబర్లు కేటాయించినట్లు సర్పంచ్ ఫిర్యాదు మేరకు గుమ్మడిదల మండల పంచాయతీ అధికారి ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించడానికి ఆదేశించినట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారి సమర్పించిన నివేదిక ద్వారా పంచాయతీ కార్యదర్శి జి.ఎం. సుదర్శన్ అక్రమ ఇంటి నెంబర్లు కేటాయించినట్లు రుజువైనందున అతన్ని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలని డివిజనల్ పంచాయతీ అధికారికి ఆదేశించినట్లు తెలిపారు.



# ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

## పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ స్వీకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 13, మనం న్యూస్ః ఎన్నికల విధుల నిర్వహణకు అన్ని విధాలా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌లో ఉండే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి స్వీకరించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ రేపటిలోగా పూర్తి కావాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. 80ఏళ్లు నిండిన వృద్ధులు, వికలాంగులకు అత్యవసర సేవల విభాగం సిబ్బందికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నగదు, లిక్కర్



తదితర సామాగ్రి పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా చూడాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖ ఎస్ఈలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే బీజేపి లక్ష్యం

## మండల పార్టీ అధ్యక్షులు బీమరి గణేష్ ముదిరాజ్



జగదేవ్‌పూర్, నవంబర్ 13, మనం న్యూస్ః అన్ని వర్గాల అభ్యున్నతే బీజేపి లక్ష్యమని జగదేవ్‌పూర్ మండల బీజేపి అధ్యక్షులు బీమరి గణేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మాదిగల విశ్వరూప సభకు హాజరైన బిసి బిడ్డ , ప్రధాని మోదీ ఇచ్చిన హామీ అతి త్వరలో కమిటీ వేసి ఏ, బి, సి, డి వర్గీకరణకు బీజేపి కంకణం కట్టుకుందని, అణగారిన సోదరులకు ఇచ్చిన భరోసా చారిత్రాత్మకమైందన్నారు. దేశ చరిత్రలో మార్పులు తీసుకువచ్చిన తలాక్ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి విప్లవాత్మక మార్పులు బీజేపి తీసుకువచ్చిందన్నారు. వర్గీకరణ అంశం కూడా సనాయసంగా పరిష్కరిస్తుందని, అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపి కట్టుబడి ఉందన్నారు.

# ముప్పై ఏళ్ల కల సాకారం కాబోతుంది

## ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు తప్పెట రాములు



జగదేవ్‌పూర్, నవంబర్ 13, మనం న్యూస్ః ముప్పై ఏళ్ల కల అలుపెరుగని పోరాట వీరుడు మంద కృష్ణ మాదిగ ద్వారా సాకారం కాబోతుందని ఎంఆర్ ఎపిఎస్ మండల నాయకులు తప్పెట రాములు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఆమట్లాడుతూ 30 ఏండ్ల దండోరా ప్రస్థానంలో ఎనోన అలుపెరుగని పోరాటాలు చేసి అనేక మందికి అండగా ఇనలిచిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు. పేదోడి ఆరోగ్య స్ఫూర్తిప్రదాత, అంగవైకల్యం ఉన్న వారికి ఆపద్బాంధవుడు అన్నారు. కృష్ణన్న కన్నీటి చుక్క వెనుక ఎలాంటి రాజకీయ కారణాలు లేవని, జాతి ప్రయోజనాలు తప్ప ఇంకేమీ లేవని, ఆయనను చూసి యావత్ జాతి గుండెల్ని కలిచివేసాయన్నారు. అంతిమ విజయం సాధించడంలో పక్కా ప్రణాళికతో ఉన్నాడని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభించబోతుందన్నారు.

# బీజేపి పార్టీలోకి భారీ చేరికలు



సంగారెడ్డి, నవంబర్ 13, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలో బీజేపి అభ్యర్థి పులిమామిడి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపిలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపిలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీలో అంతా సమానమే అన్నారు. చేరిన వారిలో ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ యువత కార్యదర్శి కొండాపూర్ మాజీ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యకర్తలు సుమారు వంద మంది ఉన్నారు.




# ప్రభు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

సదాశివపేట, నవంబర్ 13, మనం న్యూస్ః వెల్దూరు గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ప్రభు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ అమలుచేసే ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద, బడుగు బలహీన వర్గాల కోసమే ఈ ఆరు పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో జగ్గారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, ఫయాజ్, సామెల్, దశరథ్, రాజ్‌కిరణ్, సుధీర్, నిజామొద్దీన్, నవీన్ ప్రశాంత్, మల్లన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ఆదాయంతోనే బిఆర్ఎస్ పాలన

దుబ్బాక/తొగుట, నవంబర్ 13, మనం న్యూస్ః రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మద్యం ద్వారా వచ్చిన ఆదాయంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. సోమవారం తొగుట మండల పరిధిలోని ఘనపురం, కాన్గల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళ్ళ, నిధులు, నియామకాలు ప్రాతిపదికన జరిగిన ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా పదేళ్లుగా మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ అని ధ్వజమెత్తారు. వృద్ధులకు రెండువేల పెన్షన్ ఇచ్చి గొప్పలు చెప్తున్న ప్రభుత్వం యువతకు నియామకాలు ఇవ్వకుండా నిలువునా ముంచిందన్నారు. పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, దేశ ప్రధాని మోదీ నాయకత్వంలో కరోనా కష్ట కాలంలో ప్రతి ఒక్కరికి ఉచిత టీకాలు, ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందని, ఉచిత పంపిణీని మరో ఐదేళ్లు పొడిగించారన్నారు. రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతోనే బిఆర్ఎస్ పాలన సాగిస్తుందని విమర్శించారు. దుబ్బాకకు జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో ప్రశ్నించంగా తొగుట మండలంలో పలు గ్రామాలకు రోడ్లు వేయించుకున్నామన్నారు. మరిన్ని గ్రామాలకు నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకుండా అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నవారెవరో ప్రజలు గుర్తించాలన్నారు. ఇన్నేళ్లు ఎంపిగా ఉన్న వ్యక్తి నేడు ఎమ్మెల్యేగా వచ్చి ప్రజల కోసం ఏం చేస్తాడో చెప్పాలన్నారు. తాను నిరంతరం దుబ్బాక ప్రజల కోసమే జీవిస్తానని, ఎలాంటి బెదిరింపులకు బెదిరేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విభీషణ్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిక్కుడు చద్రం తదితరులు పాల్గొన్నారు.





## -దౌల్తాబాద్‌లో....

పదేళ్ల కాలంలో ఎంపిగా ఉన్న వ్యక్తి గ్రామాల్లోకి రాని వ్యక్తి నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అభ్యర్థిస్తాడని బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేరని, నేడు ఎంతో మందికి రేషన్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం ద్వారానే పాలన సాగిస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించకుండా కేవలం పింఛన్‌లు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ఆ పింఛన్ కూడా చాలా మందికి అందడం లేదని, పింఛన్ అడిగితే అప్పుడిస్తాం, ఇప్పుడిస్తామని ప్రభుత్వం మాట దాటేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడ్డది కానీ ఏ ఒక్కరి ఇంట్లో ఒక నిరుద్యోగికి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన బిఆర్ఎస్ పోలేదని, నిరుద్యోగుల ఉసురు తీస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వడంలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. పేద ప్రజల కోసం పోరాడిన పార్టీ బిజేపి అన్నారు. దళితుడిని సీఎం చేస్తానని మాట ఇచ్చి మొదటి హామీనే తుంగలో తొక్కిన నిరంకుశ పాలకుడు కేసీఆర్ అని విమర్శించారు. ఇలాంటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా ఈసారి బీజేపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.



## -మిరుదొడ్డిలో....

దుబ్బాకలో జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన సుమారు 40 మంది యువకులు పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజలు బీజేపి వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. బీజేపి కార్యకర్తలు సైనికుల్లా పని చేసి దుబ్బాకలో కాషాయ జెండా ఎగురవేయడం కోసం కష్టపడి పని చేయాలన్నారు. తనను గెలిపించిన తర్వాత దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. తనను మరోసారి గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల ప్రధాన కార్యదర్శి యాద గిరి, కుమార్, ఆయా గ్రామస్తులు, పార్టీలో చేరిన యువకులు పాల్గొన్నారు.







